# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శనివారం, తెలంగాణ
06 డిసెంబర్ 2025



## బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు



**మిర్యాలగూడ డిసెంబర్ 5(నినాదం):** మిర్యాలగూడ మండలం కాల్వపల్లి తండా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బాదావత్ వనిత ప్రతాప్ సింగ్ నాయక్ పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఆ పార్టీకి రాజీనామా చేసి మిర్యాలగూడ పట్టణం బిఆర్ఎస్ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహారెడ్డిల సమక్షంలో బిఆర్ఎస్ లోకి చేరారు. ఈ సందర్భంగా వారిరువురు బిఆర్ఎస్ లో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండేళ్ల కాంగ్రెస్ అవినీతి పాలనలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయకుండా కేవలం కమిషన్ల కోసం మాత్రమే క్యాబినెట్ పనిచేస్తుందన్నారు. వాళ్లకు బుద్ధి రావాలంటే గ్రామపంచాయతీ ఎన్నికల్లో అన్ని గ్రామాలలో గులాబీ జెండాను ఎగరవేయాలన్నారు. కార్యక్రమంలోబిచింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, మట్టపల్లి సైదయ్య యాదవ్, జెట్టి లింగయ్య, భిక్షానాయక్, తలకొప్పుల సైదులు, చెన్నబోయిన వీరయ్య, దొండ రామరాజు, భూక్య సేవానాయక్, ప్రేమ్ నాయక్ ఉన్నారు. అభ్యర్థి వనిత ప్రతాప్ నాయక్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారు లక్ష్మి, హరికోటి, చక్రియానాయక్, బాలు, ధీరావత్ సైదమ్మ, జామలనాయక్, కిషన్ నాయక్, శ్రీనునాయక్, గణేష్, నాజమ్మ, మౌలాల్ నాయక్, చింటూనాయక్, ప్రసాద్ నాయక్ ,నీలమ్మ, లక్ష్మీపతి, అరుణ, పద్మ వాంకుడోత్, దిరావత్ దివ్య, ఇస్లావత్ బుజ్జి, ధరావత్ దివ్య, వాంకుడోత్ బుజ్జి, ధీరావత్ బాసు, రమేష్ ఉన్నారు.

## పోలింగ్ బూతుల వారీగా సర్వం సిద్ధం



**మిర్యాలగూడ, డిసెంబర్ 5(నినాదం):** మిర్యాలగూడ మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికలకు పోలింగ్ బూతు వారిగా సామాగ్రి అధికారులు, సిబ్బంది సర్దుతు న్నారు. మిర్యాలగూడ మండలంలోని 46 గ్రామపంచా యతీ, 348 వార్డుల్లో సుమారు 394 పోలింగ్ కేంద్రాలకు అవసరమయ్యే ప్యాకింగ్ కవర్లు, ఇంక్ బాటిల్స్, స్టాంప్ ప్యాడ్స్, పెన్నులు, అభ్యర్థుల పేర్లు, గుర్తులు సూచించే పోస్టర్స్ తదితర సామాగ్రి పోలింగ్ కేంద్రాల వారిగా మాస్టర్ ట్రైనర్స్ పర్యవేక్షణలో ప్యాక్ చేశారు. అదేవిధంగా బ్యాలెట్ బాక్సులను సర్వీసింగ్ చేసి సిద్ధం చేశారు. ఈ ప్రక్రియను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.శేషగిరిశర్మ, ఎంపిఓ మాతంగి రమేశ్, సూపరింటెండెంట్ పి. కరుణాకర్ రావు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎపిఓ బి.కళావతి, ఇసి రేణుక తదితరులున్నారు.

## బీఎస్పీ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గుగులోత్ అచ్చమ్మ



**డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 05(నినాదం):** బహుజన సమాజ్ పార్టీ డోర్నకల్ నియోజక వర్గ ఇంచార్జీ పార్వతి రమేష్ నాయక్ ఆశీస్సులతో గూగులోతు అచ్చమ్మ వెంకట్యా తండా జనరల్ మహిళా సర్పంచ్ అభ్యర్థి గా నామినేషన్ దాఖలు చేశారు.వెంకట్యా తండా పంచాయతీ పార్టీ శ్రేణులు.6వ వార్డు సభ్యులుగా బానోతు కళ్యాణి,7 వ వార్డు అభ్యర్థి గా గూగులోత్ కమిలి లు నామినేషన్ వేశారు.ఈ కార్యక్రమం లో మండల సెక్రెటరీ మోహన్ నాయక్, తండా పెద్దలు లింగ నాయక్, భీమా నాయక్,కిషన్ నాయక్ లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ వార్డు అభ్యర్థి సిపిఎంలో చేరిక



**మిర్యాలగూడ డిసెంబర్ 5(నినాదం):** ప్రజలకు కోసం పనిచేసే నాయకులకు ప్రజలు అండగా నిలువాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడు గ్రామంలో బిఆర్ఎస్ వార్డు అభ్యర్థి ఇద్దేబోయిన వెంకన్న శుక్రవారం సిపిఎం పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం చేస్తున్న ప్రజా ఉద్యమాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారన్నారు. ప్రజల కోసం పనిచేసే నాయకులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు చౌగాని సీతారాములు, మండల నాయకులు చౌగాని వెంకన్న, నాగయ్య, నరసింహులు, సోమయ్య, సోమయ్య, చితకల సువార్త, శేఖర్ గుండు నాగయ్య, వెంకటయ్య, చౌగాని లింగయ్య, రామయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ సమస్యలను పరిశీలించిన కార్పొరేటర్

**కాప్రా, డిసెంబర్ 5 ( నినాదం ) :** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్ కాలనీ మరియు అశోక్ నగర్ కాలనీలో నెలకొన్న భూగర్భ డ్రైనేజి సమస్యలను జలమండలి అధికారులతో, జిహెచ్ఎంసి అధికారులతో మరియు స్థానిక కాలనీ వాసులతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. మురుగు నీటి వ్యవస్థ, వరద నీటి సమస్య వల్ల స్థానికులు పడుతున్న ఇబ్బందులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్య పరిష్కారం కొరకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు కార్పొరేటర్. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ ఈఈ నాగేందర్, డిఈ రూపా, ఏఈ శ్రవంతి, జలమండలి అధికారులు డిజి ఎం సతీష్ స్థానిక నాయకులు బోదసు లక్ష్మీనారాయణ, నాగరం బాబు, చిగుళ్ల శ్రీనివాస్, నాగేందర్, దయాకర్ రెడ్డి, నాగరం శేఖర్, బాసిత్, రామంజి, శ్రీనివాస్, మహేష్, నరేష్, రాజు పాల్గొన్నారు.



# సాహిత్య విలువలే శాశ్వతం

**తెలంగాణ భాషలో కథలు వచన కవితా పోటీలు నిర్వహించడం భేష్**

**ఘనంగా హరిదా సరస్వతి రాజ్ సాహిత్యోత్సవం**



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 5 (నినాదం) :** సాహిత్య విలువలు ఉన్న సినిమా పాటలు చిరకాలం నిలుస్తాయని, డాక్టర్ దాశరథి, సినారే, సిరివెన్నెల సీతారామశాస్త్రి, వేటూరి సుందర రామమూర్తి, చంద్రబోస్ తదితర సినీ కవులు నిరూపించారని వారంతా తమకు ఆదర్శమని ప్రముఖ సినీ గేయ రచయిత వరికుప్పల యాదగిరి అన్నారు. గురువారం నాడు నవ్య భారతి గ్లోబల్ స్కూల్ సమావేశ మందిరంలో హరిదా రచయితల సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్ అధ్యక్షతన జరిగిన జరిగిన "సరస్వతి రాజ్ హరిదా సాహిత్యోత్సవం" కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కవిత్వం రాసే కవులను, కథలు రాసే రచయితలను కలవడం అంటే అంతకు మించిన విలువైన రోజు మరేది లేదని ఆయన అన్నారు. తెలంగాణ భాషలో అంతర్జాతీయ స్థాయిలో కథల పోటీలను, వచన కవితా పోటీలను నిర్వహించడం ద్వారా తెలంగాణ భాషకు పెద్దపీట వేయడం జరిగిందని ఇది మునుముందు కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే పరిశోధకుడు విమర్శకుడు కవి రచయిత ప్రచురణకర్త ఉద్యమకారుడు అయిన డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ కు సరస్వతి రాజు హరిదా తెలంగాణ విశిష్ట సాహిత్య పురస్కారాన్ని అందజేసే సభలో పాల్గొనడం సుక ృతంగా భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఘనపురం దేవేందర్ మాట్లాడుతూ తెలంగాణ భాష జీవదాషే అని, ప్రజల జీవితాన్ని పరిమళం లాగ ఆవిష్కరిస్తుందని తమ బాధ్యతగా ఈ పోటీలు నిర్వహించామని తెలిపారు. తెలంగాణ విశిష్ట సాహిత్య పురస్కారాన్ని గతంలో సామల సదాశివ, ఆచార్య గోపి, డాక్టర్ నాళేశరం శంకరం, వి నరసింహారెడ్డి, ఏనుగు నరసింహారెడ్డిలకు అందజేశామని ఈసారి వారి కోవలో తెలంగాణ విద్యార్థికి కారణం అవుతున్న డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ కు అందించడం గర్వంగా ఉందని తెలిపారు. అవార్డు స్వీకర్త డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ అస్తిత్వానికి భాష ప్రతీక అని, అస్తిత్వం నిలుపుకునేందుకు చేసే ప్రతి ప్రయత్నం హర్షనీయమన్నారు. ప్రభుత్వాలు తెలంగాణ అస్తిత్వాన్ని పరిరక్షించడానికి నిలబడాలని, అస్తిత్వం కనుమరుగ చేయడానికి కవులు, బుద్ధి జీవులు ఏమాత్రం సహించరు అని తెలిపారు. ఈ సాహిత్య ఉత్సవం తెలంగాణ సాహిత్య చరిత్రలో గొప్ప కార్యక్రమంగా నిలబడిందన్నారు. కార్యక్రమంలో కీలక ఉపన్యాసం చేసిన తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నాళేశ్వరం శంకర మాట్లాడుతూ రచయితల సంఘాలు చైతన్యవంతంగా పనిచేయడం తెలంగాణకు ఉన్న శక్తి అన్నారు. భాషను సాహిత్యాన్ని నిరంతరం ప్రోత్సహించడం నవతరానికి బాటలు వేయడం సులువు అవుతుందని అన్నారు. డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ తెలంగాణ చరిత్రకు సాహిత్యానికి ఎనలేని సేవలు చేస్తున్నారని కొనియాడారు. ఈ సభలో ఉత్తమ కథా రచయిత పురస్కారాన్ని స్వీకరించిన ప్రసిద్ధ కథకులు డాక్టర్ కాలువ మల్లయ్య మాట్లాడుతూ 1000 కథలు రాసి అనేక బహుమతులు గెలుచుకున్న తనకు హరిదా సరస్వతీ రాజ్ పురస్కారం ఎంతో అమూల్యమైనదని, వారి క ృషి కథా సాహిత్య వికాసానికి తోడ్పడుతుందని తెలిపారు. ఉత్తమ వచన కవితా రచయిత పురస్కారాన్ని అందుకున్న చిందం రమేశ్ మాట్లాడుతూ అమ్మ భాషలో కవిత్వం రాయడం అందమైన అనుభవమని, స్పష్టంగా సరళంగా అనుభూతులను కవిత్వీకరించడం తెలంగాణ భాషలో సులభ సాధ్యమని తెలిపారు. కార్యక్రమంలో న్యాయ నిరే?తలు ప్రసిద్ధ కవి డాక్టర్ చమన్, రచయిత అనిల్ ప్రసాద్ సమీక్షోపన్యాసాలు చేశారు. బహుమతి ప్రదాత నవ్య భారతి విద్యాసంస్థల అధినేత క్యాతం సంతోష్ కుమార్ మాట్లాడుతూ పుస్తక పఠనాన్ని మించిన జ్ఞాన సంపాదించే మార్గం లేదని తన తల్లిదండ్రులు సరస్వతి, రాజేశ్వర్ అదే ఆశయంతో తమల్ని ఉన్నతులుగా తీర్చిదిద్దారని, హరిదా రచయితల సంఘం సాహిత్య కార్యక్రమాలకు అండగా నిలవడం ద్వారా ఆశయాలను తాము కొనసాగిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ భాషలో కథారచన పోటీల విజేతలు డాక్టర్ కాలువ మల్లయ్య, కళా గోపాల్, దుద్దుమ్పూడి అనసూయ, శారద పువ్వాడ, దేవరపాగ జ్ఞానేశ్వర్, పరకపెల్లి యాదగిరి, నామని సుజనా దేవి, కోటమర్తి రాధా హిమబిందు, బండారి రాజ్ కుమార్, మంజీత కుమార్, తెలంగాణ భాషలో వచన కవితా రచన పోటీ విజేతలు చిందం రమేశ్, కటుకోజ్వల రమేశ్ , ఐలేని గిరి, మరింగంటి శ్రీకాంత్, డాక్టర్ సబ్బని లక్ష్మీనారాయణ, దుద్దుంపూడి అనసూయ, అన్నవరం దేవేందర్, దారం గంగాధర్, కళా గోపాల్, చొప్పదండి సుధాకర్ లకు నగదు పురస్కారాలు జ్ఞాపికలు ప్రశంసా పత్రాలతో సత్కరించారు. హరిదా మహర్షి దయానంద సరస్వతి ద్వి శతాబ్ది జయంతి పురస్కారాలను ఆచార్య శ్రీధర, డాక్టర్ ఎం ఆనంద్ కుమార్ లకు బహుకరించారు. హరిదా సరస్వతీ రాజ్ తెలంగాణ రాష్ట్ర విశిష్ట సాహిత్య పురస్కారం డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ కు, హరిదా సరస్వతీ రాజ్ జిల్లా స్థాయి సాహిత్య పురస్కారాలను సిర్ప లింగం , మోత్కూరి అశోక్ , బట్టు శ్రీధర్ రాజు, రమేశ్ , విట్టం ధనుంజయ్ లకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో శివలింగం బ ృందం ఆలపించిన గీతాలు, తిరుమల శ్రీనివాస్ ఆర్య వ్యాఖ్యానం ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ క్యాతం శిరీష్, డాక్టర్ సవితా రాణి, నరాల సుధాకర్, జి నరసింహస్వామి, డాక్టర్ సుంకరి గంగాధర్, తిరుమల శ్రీనివాస్ ఆర్య, దేవసాని కైలాస్, నాగనాథ్, రామ్ స్మ ృతిక్, సుఖ్ దేవ్, నాగనాథ్, డాక్టర్ వెంకన్న జ్యోతి, కామినేని రేణుక, అన్యం పద్మజా రెడ్డి, రూపేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మామిడి పూత దశలో.. తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు



- ఉద్యాన పంటల సాగు లాభదాయకం
- పంట మార్పిడితో అధిక ఆదాయం

**మహబూబాబాద్, డిసెంబర్ 05(నినాదం):** శుక్రవారం మహబూబాబాద్, డోర్నకల్, కురవి, సీరోలు, నెల్లికుదురు, తొర్రూరు మండలాలలోని పలు గ్రామాలలో సాగు చేస్తున్న మామిడి తోటలను పరిశీలించిన జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న. సీజన్ ప్రారంభం అవుతుంది కనుక మామిడి రైతులు మేలైన యాజమాన్య పద్ధతులతో పాటు సస్య రక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.మొగ్గలను ఉత్తేజపరచి తొందరగా పూత తెప్పించడానికి డిసెంబర్ 15-20ల మధ్య నీటి వసతి ఉన్న తోటల్లో పాదుల్లో తేలిక పాటి తడి ఇవ్వటం లేదా లీటరు నీటికి పొటాషియం నైట్రేట్ 10 గ్రా, ం యూరియా 5 గ్రా. చొప్పున కలిపి చెట్టుపై పిచికారి చేయడం వల్ల పూమొగ్గలు దాదాపు ఒకేసారి చిగురించి పూత త్వరగా వచ్చేలా చేయవచ్చు. పూలు వికసించకుండా చేసే తేనె మంచు పురుగులను లీటరు నీటికి 0.3 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ కలిపి పిచికారి చేయడం ద్వారా నివారించుకోవచ్చు మరియు క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటిలో కలిపి పూల గుత్తుల పై పిచికారి చేయాలి. తెల్లని పొడి లాంటి (బూడిద తెగులు) బూజు నివారణకు పూమొగ్గలు కనిపించిన దశలో లీటరు నీటికి 3 గ్రా. నీటిలో కరిగే గంధకం లేదా లీటరు నీటికి హెక్సాకొనజోల్ 2 మి.లీ. లేదా ప్రొపికొనజోల్ 1 మి.లీ. లేదా డైనోకాప్ 1 మి.లీ. చొప్పున కలిపి పూత కాడలు తడిచేలా పిచికారి చేయాలి. పూత మాడు తెగులు నివారణకు మొగ్గ బయటకు వచ్చే దశలో 3 గ్రా. కాపర్ ఆక్సీ క్లోరైడ్, పచ్చిపూత మీద 1 గ్రా. కార్బండాజిమ్ లేదా 1 గ్రా. థయోఫినైట్ మిథైల్ ను లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలని అన్నారు. మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలని, నిత్యం రోగనిరోధక శక్తికి, ఆరోగ్యంగా ఉండటానికి పోషకాలు అందించే పండ్ల తోటలు అయిన జామ, నిమ్మ, అరటి, బొప్పాయి, సీతాఫలం, పనస, నేరేడు, అవకాడో, ఫ్యాషన్ ఫ్రూట్, కూరగాయలు, ఆకు కూరలు, మునగ, వెదురు మొదలైనవి సాగు చేయాలని తద్వారా ఎకరానికి లక్ష రూపాయలు నికర ఆదాయం పొందాలని రైతులకు విజ్ఞప్తి చేశారన్నారు. ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రో ట్రే లో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు.



## అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాలు నివారించవచ్చు

**అగ్నిమాపక శాఖ అధికారి చంద్రశేఖర్**



**జవహర్ నగర్, డిసెంబర్ 5 (నినాదం):** అప్రమత్తత ఉపాయాలతోనే అగ్ని ప్రమాదాలు నివారించవచ్చునని అగ్నిమాపక శాఖ అధికారి చంద్రశేఖర్ అన్నారు. పరిసరాలతో పాటు వివిధ ప్రాంతాలలో జరిగే అగ్ని ప్రమాదాలపై, ముందు జాగ్రత్తలు అప్రమత్తత, నివారణ ఉపాయాలు ద్వారా అగ్గి ప్రమాదాలను నివారించవచ్చునని తద్వారా జరిగే ఆస్తి నష్టం, ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చునని తెలిపారు. జిహెచ్ఎంసి జవహర్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అగ్నిమాపక శాఖ, బాల్ రక్షాభారత్, సేల్స్ ఫోర్స్ సంస్థల సహకారతో శుక్రవారం అగ్ని ప్రమాదాలు విపత్తుల నివారణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ విపత్తుల సంభవించినప్పుడు ఎలాంటి చర్యలు తీసుకోవాలి, ప్రమాదాన్ని తగ్గించే విధానాలను అగ్నిమాపక సిబ్బంది ప్రదర్శనలిస్తూ కళ్లకు కట్టినట్టు చూపించారని వివరించారు. ఈ కార్యక్రమంలో నరసింహ, ఎంఈఓ నరసింహ, ప్రిన్సిపాల్ అజం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అగ్నిమాపక సిబ్బంది, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# అభ్యర్థులకు పైసల రంది!

**ఎన్నికల వ్యయంపై అభ్యర్థుల ఆందోళన**

**డబ్బుల సర్దుబాటుకు ఇబ్బందులు**

**ఆస్తుల తనఖాకు సిద్ధమవుతున్న పోటీదారులు?**

**కోదాడ,నినాదం:** గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల కోలాహలం మొదలైంది.పార్టీ రహిత ఎన్నికలు జరుగుతున్నా ఆయా పార్టీల నేతలు తమ నాయకులు, అనుచరులను బరిలో దింపారు. అయితే పోటీలో నిలవనున్న అభ్యర్థులకు పైసల రంది పట్టుకుంది. తమ గెలుపు కోసం ఎంత ఖర్చయినా పెట్టడానికి ముందుకొస్తున్న అభ్యర్థులు తమ ఆస్తులను తనఖా పెట్టడానికి, కొందరు అమ్మడానికి సిద్ధపడుతున్నారు. రూ.10 నుంచి రూ.30 లక్షలకు పైగా ఖర్చు.. చిన్న పంచాయతీల్లో పోటీ చేసే అభ్యర్థులు రూ. 10 లక్షలు, మేజర్ గ్రామపంచాయతీల పరిధిలో పోటీ చేసే అభ్యర్థులు రూ. 20 లక్షల నుంచి 30 లక్షల వరకు ఖర్చు చేసేందుకైనా వెనుకాడడం లేదు. జనరల్, బీసీలకు రిజర్వ్ అయిన గ్రామాల్లో పోటాపో టీగా ఖర్చు చేసేందుకు సర్వం సిద్ధం చేసుకుంటున్నారు. గ్రామాల్లో సర్పంచ్ కీలకం కావడం.. నిధులన్నీ సర్పంచ్ ఆధ్వర్యంలోనే ఖర్చుచేయనుండడం తో పోటీకి సై అంటున్నారు. ఒక వేళ ఓడిపోతే సెంటిమెంట్తో వచ్చే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనైనా పదవి దక్కుతుందనే ఆశాభావంతో ముందుకు సాగుతున్నారు.

**గెలిచినా.. ఓడినా కష్టాలే..**

డబ్బులు భారీగా ఖర్చు పెట్టి ఎన్నికల్లో గెలిచిన వారికి మొదట పదవి ఆనందపరిచినా, వెంటనే అప్పులు తీర్చడం మొదటి ప్రాధాన్యతగా మారనుంది. ఓడిపోయిన వారి పరిస్థితి మరింత దారుణం గా ఉండనుంది. అప్పులు చెల్లించలేక కుంటుంబం మొత్తం ఆర్థిక



ఇబ్బందులతో ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉంది. ఇలా ఎన్నికల్లో యథేచ్ఛగా డబ్బులు ఖర్చు చేసి గెలిచినా, ఓడినా ఇరువురు అభ్యర్థులు సైతం కష్టాలు తప్పకపోవచ్చనే చర్చ జరుగుతోంది. పోటీ చేసిన అభ్యర్థులు సంయమనం పాటించి డబ్బులు ఇచ్చి ఓట్లు కొనుక్కునే కంటే నిజాయితీగా ప్రచారం చేసి నిస్వార్థంతో సేవ చేస్తామని ఓట్లు పొందితే బాగుంటుదని యువత అభి ప్రాయం వ్యక్తం చేస్తోంది. ఓటర్లు కూడా ఎన్నికల సమయంలో వచ్చే మద్యం, డబ్బులకు ఆశపడి ఓటును అమ్ముకుంటే ఐదేళ్లు కష్టాలు తప్ప వని ఆలోచించాలి. అందుకే డబ్బు లు తీసుకోకుండా నిజాయితీగా గ్రామాభివృద్ధికి సేవ చేసేవారికి ఓట్లు వేసి ఎన్నుకోవాలని అభిప్రాయపడుతున్నారు.

**ఏకగ్రీవాలపై మొగ్గు...?**

భారీగా ఖర్చుపెట్టి ఇబ్బందులు పడటం కన్నా ఏకగ్రీవాలు చేసుకుంటే మంచిదనే అభిప్రాయాలు నేతల నుండి కూడా వినిపిస్తున్నాయి. గత అనుభవాల దృష్ట్యా పోటీలో ఉన్న అభ్యర్థులు ఏకగ్రీవాలకు మొగ్గు. చూపిస్తున్నారు. కొన్నిచోట్ల మాత్రం సై అంటే సై అంటూన్నారు. కోదాడ నియోజకవర్గం లోని మోతే మండలంలో ఓ తండా ఏకగ్రీవం కాగా! అనంతగిరి మండలంలో ఇప్పటికే రెండు గ్రామాలు ఏకగ్రీవం అయ్యాయి. ఈ ఏకగ్రీవాలపై అధికారులు అఫీషియల్ గా ప్రకటించాల్సి ఉంది. అనంతగిరి మండలంలో మరో గ్రామం కూడా ఏకగ్రీవం చేసేందుకు ఇరువురు పోటీ దారులు వారి మద్దతు దారులు సమావేశం ఏర్పాటు చేసుకొని రాత్రి వరకు చర్చించారు. నేడు మూడు గంటలకు నామినేషన్లు విత్డ్రాలు ఉండడంతో ఆ సమయంలోపు ఎంతమంది తమ నామినేషన్లు విత్డ్రా చేసుకుంటారు ఎవరెవరు బరిలో నిలుస్తారనేది తెలియాల్సి ఉంది..

